క్లుప్తంగా

అరకు ఎమ్మెల్యే పరామర్శ



నారింజవలసలో కోమల అంత్యక్రియల్లో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

డుంబ్రిగుడ: మండలంలోని కురిడి పంచాయతీ నారింజవలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త పూజారి సాయి (ఎమ్మెల్యే డ్రైవర్) నాయనమ్మ పూజారి కోమల(80) ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం దంపతులు నారింజవలస గ్రామానికి చేరుకొని కోమల భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కురిడి సర్పంచ్ లచ్చు, మండల పార్టీ అధ్యక్షుడు పి.పరశురామ్, మాజీ ఎంపీటీసీ మహదేవ్, నాయకులు కమ్మిడి అశోక్‌కుమార్, బాకా సింహాచలం, తుమ్‌నాథ్, పరశురామ్, కామేశ్వరరావు తదితరులున్నారు.

పీసా చట్టంపై అవగాహన



ఎంపీడీవో కె.ఆర్.విజయ

అడ్డతీగల: పీసా చట్టం నియమావళి, అమలుపై ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బందికి ఈ నెల 13 నుంచి 20వ తేదీ వరకు శిక్షణ ఇస్తున్నట్టు ఎంపీడీవో కె.ఆర్.విజయ తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ ఆదేశానుసారం శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పీసా చట్టం నియమావళి, ఎఫ్ఆర్‌ఏ 2006 నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, సిబ్బంది శిక్షణ తరగతులకు హాజరుకావాలన్నారు.

రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య



ఏవో కె.విశ్వనాథ్

గంగవరం: రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయింపునకు చర్యలు తీసుకుంటున్నట్టు వ్యవసాయాధికారి కె.విశ్వనాథ్ తెలిపారు. వ్యవసాయ సేవలను సులభతరం చేయడానికి రైతులకు ఈ ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య మంజూరుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు పొందడానికి ఈ సంఖ్య ఉపయోగపడుతుందన్నారు. ఆధార్ నంబర్‌కి అనుసంధానమైన ఫోన్ నెంబర్, పాస్‌బుక్ వంటివి తీసుకుని రైతు సేవా కేంద్రానికి వెళ్లి రైతులు వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



కిలగాడలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రామకృష్ణ, నిర్వాహకులు

ముంచంగిపుట్టు: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్‌ఐ జె.రామకృష్ణ అన్నారు. మండలంలోని కిలగాడ పంచాయతీ కేంద్రంలో మార్చి 10 నుంచి జరుగనున్న గంగమ్మతల్లి మహోత్సవాలను పురస్కరించుకొని మండల స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం మొదలయ్యాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌ఐ రామకృష్ణ, స్థానిక వైద్యాధికారి రమేష్, సర్పంచ్ శివశంకర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాంప్రసాద్ తదితరులు టోర్నీని ప్రారంభించారు. టోర్నీలో తొలిమ్యాచ్ ఆడుతున్న గంపరాయి, చుట్టుమెట్ట జట్లను వారు పరిచయం చేసుకున్నారు. గెలుపు, ఓటములను పట్టించుకోకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఎస్‌ఐ రామకృష్ణ మాట్లాడుతూ నిరంతర సాధనతో క్రీడల్లో మెరుగ్గా రాణించవచ్చన్నారు. వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ క్రీడల వలన ఒత్తిడి తగ్గుతుందని, మానసిక స్థితి మెరుగుపడుతుందన్నారు. గ్రామపెద్దలు, టోర్నీ నిర్వాహకులు రామాంజులు, చిరంజీవిపడాల్, కేశవరావు, తాతారావు, మురళీకృష్ణ, సురేష్, శంకర్, గౌరీ, కామరాజు, రాజేష్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

60 కిలోల గంజాయి స్వాధీనం: ముగ్గురి అరెస్టు



గంజాయి నిందితులతో పోలీసులు

జి.మాడుగుల: ఒడిశా నుంచి కారులో గంజాయి తరలిస్తుండగా చిలకలమామిడి వద్ద పోలీసులు పట్టుకున్నారు.ఎస్‌ఐ షణ్ముఖరావు అందించిన వివరాలివి. మండలంలో జి.ఎం.కొత్తూరు జంక్షన్ వద్ద సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా తమకు అందిన సమాచారం మేరకు చిలకలమామిడి వైపు వెళ్తున్న కారును నిలిపి తనిఖీ చేయ గా, 60 కిలోల గంజాయి ఉన్నట్టు గుర్తించి, స్వాధీనం చేసుకొని, కారు సీజ్ చేశామన్నారు. వాహనంలో ప్రయాణిస్తున్న పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఇంపతీగల గ్రామానికి చెందిన చిక్కుడు భీమన్న, జి.మాడుగుల మండలం సొలభం పంచాయతీ కిల్లో శ్రీను, జి.మాడుగుల మండలం, పెదలోచలి పంచాయతీ గొడ్డుగూరబంద గ్రామానికి చెందిన వంతాల చిట్టిబాబు అనే ముగ్గురిని అరెస్టు చేసి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 3లక్షలు ఉంటుందని చెప్పారు.



ముంచంగిపుట్టులో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు ఇస్తున్న వైద్యాధికారి శిరీష



పాడేరులో వసతి గృహ విద్యార్థినులకు మాత్రలు వేస్తున్న వైద్యాధికారులు



పెదబయలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మాత్రలిస్తున్న ఎంపీడీవో పూర్ణయ్య



పాడేరులో విద్యార్థులకు ఆల్బెండజోల్ మందు వేస్తున్న ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి, అధ్యాపకులు

నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం

- వాడవాడలా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ
- ఆరోగ్యభద్రతపై వైద్యాధికారుల సూచనలు



జి.మాడుగులలో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మందు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ డానిష్



కొయ్యూరులో విద్యార్థికి నులిపురుగు నివారణ మందు వేస్తున్న ఎంపీడీవో, ఎంఈవో



డుంబ్రిగుడ కేజీబీవీలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు వేస్తున్న వైద్యాధికారి రాంబాబు తదితరులు

ముంచంగిపుట్టు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందును అందజేశారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. విద్యాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో వైద్యాధికారులు, ఎంఈవోలు, ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు, నిపుణులు మాట్లాడుతూ నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగును నిర్మూలిద్దామన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటోందన్నారు. వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందన్నారు. రక్తహీనతతో బాధపడుతుంటారని, తరచూ అనారోగ్యం బారిన పడతారన్నారు. 19ఏళ్లలోపు ఉన్న వారందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. మల విసర్జన తరువాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను, సిరప్‌లను అందజేశారు. ముంచంగిపుట్టు మండలంలో వైద్యాధికారి శిరీష, ఎంఈవోలు కృష్ణమూర్తి, రత్నకుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యనారాయణ, హెచ్‌ఎంలు ప్రకాశ్, లక్ష్మీ, మాణిక్యాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి పి.రాంబాబు, ఎంపీహెచ్ఈవో సౌరీ, కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.భవాని, హెచ్‌ఎం సునీత, సిబ్బంది స్వామి, సంజీవ్, రవీంద్ర, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.అరకులోయ, అనంతగిరి మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు వేశారు.

పెదబయలు: మండలంలో సుమారు 16,564 మంది విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు వేసినట్టు ఎంఈవో కృష్ణమూర్తి చెప్పారు. కార్యక్రమాల్లో వైద్యాధికారులు నిఖిల్, చైతన్య, సత్యారావు, ఎంపీడీవో పూర్ణయ్య, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగు నివారణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ రసూల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె. ప్రొగ్రాం అధికారి డాక్టర్ ప్రతాప్, వైద్యాధికారులు గోపాలకృష్ణ ఆరోగ్య విస్తరణ అధికారి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన కార్యక్రమంలో 11,500 మందికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. వైద్యాధికారి డానిష్, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంఈవో రాంబాబు, ఎంపీడీవో ప్రసాద్, సర్పంచ్ సింహాచలం, డాక్టర్ లలిత, హెచ్‌ఎం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు. సుమారు అయిదు వేల మంది చిన్నారులకు నులిపురుగు నివారణ మందు అందజేసినట్టు అధికారులు తెలిపారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో ప్రసాద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు అందజేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ వై.లక్ష్మణరావు, సీడీపీవో వై.సుధ తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 3,059 మంది చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు వేసినట్టు చెప్పారు.

కూనవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సునీల్‌కుమార్, ఎంపీడీఓ రామాంజనేయ ప్రసాద్, కార్యదర్శి సురేష్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి ఓ.భావన, ఎంపీడీవో వై.లక్ష్మణరావు, హెచ్‌ఎంలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రంపచోడవరం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాత్రలు వేయిస్తున్న వైద్య సిబ్బంది



కూనవరంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్



చింతపల్లిలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను వేస్తున్న ఎంఈవో ప్రసాద్



గంగవరంలో నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న ఎంపీడీవో లక్ష్మణరావు



అరకులోయలో విద్యార్థులకు ఆల్బెండ్‌జోల్ మాత్రలు వేస్తున్న ఎంపీడీవో లవరాజు



అడ్డతీగలలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు ఆల్బెండ్‌జోల్ మాత్రలు వేస్తున్న సిబ్బంది

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు



ప్రజా సంఘాల నేతలతో మాట్లాడుతున్న సీఐ నరసింహమూర్తి

అడ్డతీగల: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎటువంటి ఆందోళనలు నిర్వహించొద్దని సూచిస్తూ పలు యూనియన్‌లు, ప్రజా సంఘాల నేతలకు సోమవారం నోటీసులు జారీ చేసినట్టు అడ్డతీగల సీఐ బి.నరసింహమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో పలు ప్రజా సంఘాల నేతలతో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చేయవద్దన్నారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహించొద్దన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా వ్యాపార దుకాణాలు మూయించడం, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాల రాకపోకలను నిలిపివేయడం వంటివి చేయవద్దని సూచించారు.

చింతపల్లి: రెండు రోజులపాటు గిరిజన సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు చేపట్టొదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్‌ఐ వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంద్ నేపథ్యంలో ఎవరూ దుకాణాలు మూసివేయాల్సిన అవసరం లేదని, రవాణా సదుపాయాలకు ఆటంకం కలిగించొద్దని సూచించారు. ఐదుగురుకు మించి ఎవరైనా గుమిగూడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొయ్యూరు: ఎన్నికల ప్రవర్తన నియమావళి(ఎంసీసీ) అమలులో ఉన్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు తిరుగుతాయని, షాపులు తెరిచి ఉంటాయని ఎస్‌ఐ కిషోర్ వర్మ తెలిపారు. బంద్ చేపడుతున్న వివిధ సంఘాలు ప్రజలకు ఎటువంటి ఆటంకం కలిగించొద్దని సూచించారు. శాంతిభద్రతలు పరిరక్షించాలన్నారు. సెక్షన్–163 అమల్లో ఉన్నందున ఎక్కడ గుంపుగా చేరొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఎంపీడీవో కార్యాలయం మార్పు



గ్రామ సచివాలయం-2లో ఏర్పాటుచేసిన ఎంపీడీవో కార్యాలయం

అడ్డతీగల: మండల పరిషత్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో అడ్డతీగల గ్రామ సచివాలయం –2 భవనంలోనికి మార్పు చేస్తున్నట్టు ఎంపీడీవో కె.ఆర్.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. పాత ఎంపీడీవో క్వార్టర్ వద్ద నిర్మించిన గ్రామ సచివాలయం-2 భవనంలో మంగళవారం నుంచి మండల పరిషత్ కార్యాలయం కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. మండలవాసులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని గమనించగలరని తెలిపారు.

గిరిజన చట్టాలను పరిరక్షించుకోవాలి



డుంబ్రిగుడలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, గిరిజన సంఘాల నాయకులు



పెదబయలులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిజేస్తున్న నాయకులు



అరకులోయలో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన సంఘం నాయుల

అరకులోయ టౌన్: గిరిజన చట్టాలను అవహేళన చేస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11, 12 తేదీల్లో చేపడుతున్న మన్యం బంద్‌పై జిల్లా వ్యాప్తంగా సోమవారం విస్తృత ప్రచారం చేశారు. బంద్‌కు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పార్టీల నాయకులు, మాట్లాడుతూ 1/70 చట్టం సవరించాలని అయ్యన్నపాత్రుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించడమే కాకుండా ఆదివాసీల పట్ల చులకన భావంతో అవహేళన చేస్తూ మాట్లాడడం గిరిజన సమాజానికి తీరని అన్యాయమన్నారు. ఆదివాసీ హక్కులు చట్టాలు కాలరాసి ప్రైవేట్ వ్యక్తులకు గిరిజన ఖనిజ సంపదను కట్టబెట్టడానికే స్పీకర్, కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, దీన్ని గిరిజనమంతా అడ్డుకోవాలని కోరారు. రాజ్యాంగంలో ఆదివాసీలకు కల్పించిన హక్కులను హరించే అధికారం ఎవరికీ లేదన్నారు. అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై కూటమి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయ్యన్నపాత్రుడు తక్షణమే గిరిజనులకు క్షమాపణ చెప్పాలన్నారు. మన్యం బంద్‌కు అన్ని వర్గాలు ప్రజలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మన్యం బంద్‌పై గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకులోయలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి అరకు జైపూర్ జంక్షన్ వరకు ర్యాలీ సాగింది.

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర జిల్లా కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి డి.ఆనంద్, కాంగ్రెస్ నాయకులు చిన్నస్వామి సీపీఎం, సీఐటీయూ నాయకులు రామారావు, ఉమామహేశ్వరరావు, డీఎల్‌వో జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మోహన్‌రావు, బుజ్జి బాబు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం ప్రతినిధులు సూర్యనారాయణ, పోతురాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు, అల్లూరి సంఘం యూత్ అధ్యక్ష, కార్యదర్శిలు సూర్యప్రకాశ్, నవసూర్యలు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం ప్రతినిధులు ఎంఎంశ్రీను, నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు చంద్రుబాబు, కొండబాబు, సన్నిబాబు, దేవరాజు, లోయిదాస్, భగీరథరావు, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్ల మత్స్యకొండనాయుడు, మాజీ సర్పంచ్‌లు తమర్బ రాంబాబు, వంజరి సీతారాంనాయుడు, నాయకుడు పండన్న తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, నాయకులు చిన్నయ్యపడాల్, ధనుంజయ్, చిరంజీవి పడాల్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, సర్పంచ్ విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు బొజ్జిరెడ్డి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన కార్యక్రమంలో సీపీఎం నాయకులు అర్జున్‌దొర, ఐవి, బాలకృష్ణ, హరి, సత్యం, రామారావు, రాము, రత్తమ్మ పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో మైక్‌తో ప్రచారం చేస్తున్న గిరిజన సంఘం నేతలు



చింతపల్లిలో బైక్ ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ బాలయ్య, గిరిజన సంఘ నాయకులు



ఎటపాకలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నేతలు



జి.మాడుగులలో మన్యం బంద్ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నేతలు

మన్యంలో జోరుగా రబీ పనులు



వరి పొల్లాలో నాట్లు వేస్తున్న గిరిజన రైతులు

- ఊపందుకున్న నాట్లు
- కళకళలాడుతున్న పొలాలు

డుంబ్రిగుడ: మండలంలోని రబీ వరి సాగుపై గిరిజనులు అధిక సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని 18 పంచాయతీల్లో వరి సాగు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన రైతులు ఫిబ్రవరి నెల ప్రారంభం నుంచి పొలాల్లో దుక్కి పనులు చేపట్టారు. వరి నారును నాటుతున్నారు. మండలంలోని సుమారు 100 హెక్టార్‌లలో వరి పంట పండించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. వర్షాభావ పరిస్థితుల్లో కొండ వాగుల నుంచి వచ్చే నీటిని ఒడిసి పట్టి సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా జోరుగా రబీ పనులు జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా గిరిజన రైతులు సాగు పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ప్రస్తుతం పండిస్తున్న రబీ వరి పంటలు మే, జూన్‌లలో పంట చేతికి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగించవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ అధికారులు సకాలంలో సూచనలు, సలహాలు అందిస్తే మరింత దిగుబడిని సాధిస్తామని గిరిజన రైతులు చెబుతున్నారు.



వరి నాట్లు వేసిన పొలం



పొలాల్లో వరినారు

దొంగతనాలపై అప్రమత్తం

పెదబయలు: దొంగతనాలపై గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ కె.రమణ చెప్పారు. గ్రామాల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, స్థానికులు ఇళ్లలోని విలువైన వస్తువులు, నగదు, వెండి, బంగారం తదితర వస్తువులను భద్రపరచుకోవాలని సూచించారు.అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.